TELANGANA CAPITAL

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

www.telanganacapitalnews.com

TELANGANA CAPITAL NEWS

హైదరాబాద్ | సంపుటి : 1 సంచిక: 97 | మంగళవారం, ఆగస్టు 6, 2024 | కంప్లిమెంటరీ కాపీ | పేజీలు : 4

### స్టాక్ మార్కెట్లో భారీ పతనం...

## రూ.12 లక్షల కోట్లు ఆవిరి!

ముంబై: ఆగస్టు 5న దేశీయ స్టాక్ మార్కెట్ అంచనా వేయడానికి ఉపయోగపడే బారోమీటరయిన 'విక్స్' 22కు పెరిగింది. ఇది 2015 నుంచి ఇంతలా పెరగడం ఇదే మొదటిసారి. ప్రపంచవ్యాప్తంగా అమ్మకాల ఒత్తిడి అధికంగా ఉంది. నిఫ్టీ, సెన్సెక్స్ సూచీలు కూడా 3శాతం పతనమయ్యాయి. మదుపరుల రూ. 17 లక్షల కోట్లు ఆవిరయిపోయాయి. ఇదో రకంగా సోమవారం అల్లకల్లోలం అనొచ్చు. అమెరికాలో మాంద్యం ఛాయలు పొడసూపడంతో ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లు అధోముఖం పట్టాయి. మధ్యాహ్నం 11.20 కు సెన్సెక్స్ 2.83 శాతం పతనమై 78693 వద్ద, నిఫ్టీ 2.8 శాతం పతనమై 24025 వద్ద ట్రేడయ్యాయి. దాదాపు 3007 షేర్లు పతనం కాగా, 437 షేర్లు మాత్రం లాభాల్లో ఉన్నాయి. ఇక 82 షేర్లు మార్పు లేకుండా ట్రేడవుతున్నాయి. అమెరికా సూచీ నాస్ డాక్ ఫ్యూచర్స్ 2శాతం పతనం కాగా, నిక్కీ 13 శాతం మేరకు పతనమైంది. ప్రస్తుతం మన దేశీయ మార్కెట్లు కరెక్టివ్ ఫేజ్ లోకి ప్రవేశించాయనిపిస్తోంది. కంపెనీల రిజల్ట్స్, బడ్జెట్ ప్రకటన, ఫెడరల్ రిజర్వ్ పాలసీ నిర్ణయాలు మార్కెట్ పై ప్రభావం చూపాయనిపిస్తోంది. గ్లోబల్ మార్కెట్ లో అనిశ్చితి, కరెక్షన్ కు మార్గం సుగమం చేశాయి. ఇండియా విక్స్‌ను మార్కెట్ యాంగ్జయిటీ బారోమీటర్ అని కూడా అంటారు. అది దాదాపు 52 శాతం లేక 22 పాయింట్ల మేరకు పెరిగింది. ఇంది 2015 నుంచి అత్యధిక గణన అనే చెప్పాలి. విక్స్




పెరిగిందంటేనే మార్కెట్ పతనం అని అర్థం చేసుకోవాలి. నిఫ్టీ ఆటో, రియాల్టీ, మెటల్, పబ్లిక్ సెక్టార్ బ్యాంక్స్ సూచీలు 3 శాతం మేరకు పతనమయ్యాయి. కాగా నిఫ్టీలో హిందుస్థాన్ యూనీలీవర్, టాటా కన్జూమర్ ప్రొడక్ట్స్, సన్ ఫార్మా, నెస్లే, బ్రిటానియా లాభపడగా, టాటామోటార్స్, ఓఎన్ జిసి, హిందాల్కో, ఇన్ఫోసిస్, మారుతి సుజుకీ షేర్లు నష్టపోయాయి.

### బంగ్లాదేశ్ సంక్షోభం...

## మోడీతో జైశంకర్ భేటీ

న్యూఢిల్లీ: కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్ జైశంకర్ సోమవారం సాయంత్రం ప్రధాని నరేంద్ర మోడీని కలుసుకుని బంగ్లాదేశ్ పరిణమాలను వివరించారు. బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి పదవికి రాజీనామా చేసిన షేక్ హసీనా లండన్‌కు వెళుతూ ఢిల్లీ సమీపంలోని ఘజియాబాద్ వద్ద నున్న హిండన్ విమానాశ్రయంలో ఆగారు. ఈ పరిణామాల నేపథ్యంలో మోడీని కలుసుకున్న జైశంకర్ పరిస్థితిని వివరించినట్లు తెలిసింది. అయితే ఈ సమావేశం గురించి అధికారిక ప్రకటనేదీ రాలేదు. కాగా..బంగ్లాదేశ్‌లో ప్రధాని షేక్ హసీనా రాజీనామా దరిమిలా తలెత్తిన పరిణామాల నేపథ్యంలో లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సోమవారం విదేశీ వ్యవహారాల మంత్రి జైశంకర్‌ను పార్లమెంట్ హౌస్‌లో కలుసుకుని తాజా పరిస్థితిని చర్చించినట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.



## పాలకులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి: పవన్ కల్యాణ్



అమరావతి: బలోపేతమైన వ్యవస్థలను గత ప్రభుత్వం ఆటబొమ్మలాగా మార్చుకుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విమర్శలు గుప్పించారు. పరిపాలన ఎలా ఉండకూడదో గత ఐదేళ్ల పాలనలో చూశామని, జగన్ ప్రభుత్వ పాలనలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నామని, వ్యవస్థను బతికించాలంటే అన్ని తట్టుకొని ఆత్మస్థైర్యంతో నిలబడ్డామని వివరించారు. కలెక్టర్ల సదస్సులో పవన్ ప్రసంగించారు. ప్రజలు ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకానికి ప్రజాప్రతినిధులు న్యాయం చేయాలన్నారు. ప్రజలకు పాలకులు జవాబుదారీగా ఉండాలని పవన్ కల్యాణ్ సూచించారు. గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, ఒకే రోజు ఏపిలో 13, 326 గ్రామ పంచాయతీలను ఉపాధి హామీ గ్రామ సభలు నిర్వహిస్తున్నామని వివరించారు. పైలెట్ ప్రాజెక్టుగా తొలుతగా పిఠాపురం నియోజకవర్గంలో చేపడుతామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.


## స్కిల్ వర్సిటీ ఛైర్మన్‌గా ఆనంద్ మహీంద్ర...




హైదరాబాద్ : ముచ్చెర్లలో నిర్మించబోయే స్కిల్ వర్సిటీ చైర్మన్ గా ప్రముఖ బిజినెస్ మెన్ ఆనంద్ మహీంద్రను నియమిస్తున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అమెరికా టూర్ లో ఉన్న సీఎం ఈ మేరకు ప్రకటన చేశారు. కాగా, ఈ నెల ఒకటో తేదిన ముచ్చెర్లలో స్కిల్ వర్సిటీ నిర్మాణానికి రేవంత్ మంత్రులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఇది గడిచిన మరోరోజే సీఎం రేవంత్ రెడ్డిని ఆనంద్ మహింద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. ఇక ళ అమెరికా పర్యటనలో ఉన్న రేవంత్ ఆ వర్సిటికి ఆనంద్ మహింద్ర పేరును చైర్మన్ గా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## 2029లోనూ మాదే అధికారం : అమిత్ షా

న్యూఢిల్లీ: ఇప్పుడే కాదు 2029లో కూడా కేంద్రంలో అధికారం ఎన్‌డిఎదే అని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు ఈ విషయాన్ని రాసిపెట్టుకోవాలని, 2029లో కేంద్రంలో ఉండేది బిజెపి సారధ్యపు కూటమి ప్రభుత్వమే అన్నారు. స్థానికంగా మణిమజ్రా నిరంతర నీటి సరఫరా పథకానికి ఆదివారం ఆయన ప్రారంభోత్సవం జరిపారు. ఆ తరువాత విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వ బలం లేదని, ఎప్పుడైనా కేంద్రంలోనిసర్కారు కూలుతుందని ఇండియా కూటమి నేతలు చెప్పడాన్ని అమిత్ షా తిప్పికొట్టారు. ఈ పర్యాయం తుదివరకూ ఉండటమే కాకుండా , తరువాతి ఎన్నికల్లో కూడా తమదే గెలుపు అని అమిత్ షా స్పష్టం చేశారు. విపక్షాలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుకోవచ్చు. అయితే దీనిని తాము పట్టించుకునేది లేదని, కేంద్రంలో తిరిగి నెలకొనేది తమ ప్రభుత్వమే , ప్రధానిగా తిరిగి వచ్చేది మోడీనే అని కేంద్రంలో నెంబరు టూగా చలామణిలో ఉన్న అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు ఈసారి కొద్దిగా ఎక్కువ సీట్లు రాగానే తమకు తాము ఎన్నికల్లో గెలిచామనే భ్రమలో పడ్డారని షా తెలిపారు. మొత్తం ఇండియా కూటమికి దక్కిన సీట్ల కన్నా బిజెపికి ఎక్కువ స్థానాలు వచ్చాయని, దేశంలో అనిశ్చితతను సృష్టించే యత్నాల్లో భాగంగానే ప్రతిపక్షాలు ఈ విధంగా తప్పుడు మాటలకు దిగుతారని విమర్శించారు.





## నాగార్జున సాగర్‌లో రెండు గేట్లు ఎత్తివేత

నల్లగొండ: నాగార్జున సాగర్ ప్రాజెక్టు గేట్లను అధికారులు ఓపెన్ చేశారు. సిఇ, ఇతర అధికారులు రెండు గేట్లను తెరిచి దిగువకు నీటిని విడుదల చేశారు. 13, 14 నంబర్ గేట్లను ఎత్తామని నాగార్జున సాగర్ చీఫ్ ఇంజినీర్ నాగేశ్వర్ రావు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు తరువాత నాలుగు గేట్లను నల్లగొండ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తెరవనున్నారు. నాగార్జున సాగర్ జలాశయానికి ఇన్ ఫ్లో 3.75 లక్షల క్యూసెక్కులు ఉంది. సాయంత్రానికి 14 గేట్లను 5 ఫీట్ల మేర ఎత్తి దిగువకు నీటి విడుదల చేయనున్నారు.

## మఠంపల్లిని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుపుతాం: మంత్రి ఉత్తమ్

**మఠంపల్లి:** మఠంపల్లి మండలాన్ని రాష్ట్రంలో అగ్రగామిగా నిలిపేవిధంగా అభివృద్ధి చేస్తానని రాష్ట్ర ఇరిగేషన్, సివిల్ సప్లై మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మఠంపల్లి మండలం బక్కమంతుల గూడెంలో రూ.2.5 కోట్లతో నిర్మించే 33/11 కె వి విద్యుత్ ఉప కేంద్రానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఈ విద్యుత్ ఉపకేంద్రం కోసం ప్రజలు, రైతులు దశాబ్ద కాలంగా కోరుతున్నారని, ఇప్పుడు ఆ కోరిక నెరవేరిందన్నారు. సుల్తానపూర్ తండా వద్ద ఎన్ సీఎల్, చెన్నాయి పాలెం సబ్ స్టేషన్ల పనులు కూడా త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని, అలాగే ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తేవాలని అధికారులకు సూచించారు. రూ.80కోట్లతో 10 మీటర్ల వెడల్పుతో హుజుర్ నగర్ నుండి మట్టపల్లి వరకు, రూ.10కోట్లతో చౌటపల్లి నుండి మేళ్లచెర్వు వరకు, రూ.17 కోట్లతో మట్టంపల్లి నుండి జానపహాడ్ రోడ్ మార్గంలో వర్ధపురం, రాఘవాపురం వద్ద రెండు బ్రిడ్జ్ లు, అలాగే రూ.11.5 కోట్లతో చెన్నాయి పాలెం వద్ద బ్రిడ్జి నిర్మించటం జరుగుతుందని, త్వరలో పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అమరవరం, పెద్దవీడు లిఫ్ట్ ఇరిగేషన్ లకి మరమ్మతులు పూర్తి చేసి అందుబాటులోకి తేవటం జరిగిందని, మరింత ఆయకట్టును పెంచటానికి ఏమైనా లిఫ్ట్ ఇరిగేషన్లు అవసరం ఉంటే మంజూరు చేస్తానని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. రైతుల కోసం 24 గంటల నాణ్యమైన విద్యుత్ ను అందిస్తున్నామని, అలాగే గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు వాడుకున్న వారికి జీరో బిల్లు వస్తుందని, మహాలక్ష్మి పథకం కింద మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని, 500 రూపాయలకే గ్యాస్ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, హుజూర్ నగర్ ఆర్డీఓ శ్రీనివాస్, జడ్పీ సీఈఓ వీవీ అప్పారావు, టీఎస్ ఎస్పీడీసీఎల్ ఎస్.ఈ. సీహెచ్ పాల్ రాజ్, డీఈ లు వెంకట కృష్ణయ్య, డాలి నాయుడు, ఈఈ. కృష్ణ రెడ్డి, తహసీల్దార్ మంగ, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కొలువు సాధించిన నవీన్



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** గతేడాది టీఎస్పీఎస్సీ పరీక్షలు నిర్వహించగా అట్టి ఫలితాలు రెండు రోజుల క్రితం వెలువడినాయి. ఇట్టి ఫలితాల్లో రామడుగు మండలం రంగశాయిపల్లి గ్రామానికి చెందిన వేముల మొగిలి–నిర్మల ల చిన్న కుమారుడు నవీన్ మిషన్ భగీరథ ప్రాజెక్టు లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (%ాజుజు%) గా ఎంపికయ్యాడు. నవీన్ ట్రిపుల్ ఐటి బాసరలో ఇంజనీరింగ్ చదివి, గేట్ ద్వారా ఉస్మానియా క్యాంపస్ లో స్ట్రక్షరల్ ఇంజనీర్ కోర్సు పూర్తిచేసుకుని ప్రముఖ సంస్థలో అమెరికా కంపెనీకి అనుసంధానమై స్ట్రక్షరల్ ఇంజనీర్ గా పనిచేస్తూనే రాత్రి సమయాల్లో ప్రిపేర్ అవుతూ ఉద్యోగం సాధించినట్లు నవీన్ తెలిపాడు. ఇట్టి ఉద్యోగం సాధించిన పట్ల పలువురు వర్షం వ్యక్తం చేశారు.

# నో పార్కింగ్ లో నలిపిన వాహనాలకు వీల్ లాక్ అమర్చిన ట్రాఫిక్ ఎస్ఐ



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, వేములవాడ:** వేములవాడ రాజన్న ఆలయ పరిసర ప్రాంతాల్లో రోడ్డు భద్రత నియమాలపై సోమవారం ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ అవగాహన కల్పించారు. శ్రావణమాసం నేపథ్యంలో రాజన్నలయానికి భక్తులు అధిక సంఖ్య వస్తుంటారు. భక్తులతో పాటు వేములవాడ ప్రజలు నో పార్కింగ్ ప్రాంతాల్లో వాహనాలు నిలుపురాదని సూచించారు. నో పార్కింగ్ ప్రాంతాల్లో ఉన్న వాహనాలకు వీల్ లాక్ అమర్చి జరిమానాలు విధించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు.

# ఎంపీ చొరవతో గుడికి బోర్ మంజూరు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** కేంద్ర హెూమ్ సహాయ మంత్రి ఎంపీ బండి సంజయ్ సహకారంతో రామడుగు మండలంలోని మన్నారం గ్రామంలో బీరప్ప దేవాలయానికి బోర్ ను మంజూరు చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ బీరప్ప దేవాలయం వద్ద స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ కుమార్, మండల కార్యదర్శి గంటా అశోక్, అక్షయ్, కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.



# రామడుగు ఎస్సై సురేందర్ పై సీపీకి ఫిర్యాదు



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** రామడుగు ఎస్ఐ మామిడాల సురేందర్ పై కెవిపిఎస్, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం సి పి కి ఫిర్యాదు చేశామని ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు, లాయర్స్ మాట్లాడుతూ రామడుగు మండలం వెలిచాల గ్రామానికి చెందిన కుతాడి కనకయ్య ను గొర్రెల దొంగతనం ఒప్పుకోవాలని పలుమార్లు పోలీస్ స్టేషన్కు పిలిపించి థర్డ్ డిగ్రీ ప్రయోగించి విచక్షణారహితంగా కొట్టిన రామడుగు ఎస్సై సురేందర్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశామని అన్నారు. బాధితులకు రామడుగు ఎస్సై నుండి ప్రాణహాని ఉన్నదని ఎస్సై బాధితులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఎస్సై ని సస్పెండ్ చేయాలని లేనియెడల దశలవారీ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్, బిఆర్ఎస్ చొప్పదండి నాయకులు కట్టెకోల లక్ష్మణ్ కుమార్, కొంపల్లి సాగర్, శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో బ్రేక్ దర్శనం ప్రారంభించిన ప్రభుత్వ విప్





**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ వేములవాడ:** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం ప్రతి భక్తుడికి శీఘ దర్శనం కలిగేలా సోమవారం బ్రేక్ దర్శనాన్ని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రభుత్వ అభివృద్ధి గారిని వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందజేశారు.

# స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శిగా నర్రా శ్రీనివాస్ రెడ్డి ఎన్నిక



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ సిరిసిల్ల:** రాజన్న సిరిసిల్ల జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొదురుపాక ఫిజికల్ డైరెక్టర్ నర్రా శ్రీనివాసరెడ్డిని ఏకగ్రీవంగా జిల్లా వ్యాయామ ఉపాధ్యాయలు సోమవారం రోజున ఎన్నుకోవడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంబేద్కర్ నగర్ సిరిసిల్లలో సోమవారం రోజున జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి సమావేశంలో బోయినిపల్లి మండలం కొదురుపాక ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా నర్రా శ్రీనివాస్ రెడ్డిని రాజన్న సిరిసిల్ల జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డీఈవో గారు మాట్లాడుతూ మండల స్థాయి మరియు జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలను అత్యంత పారదర్శకంగా నిర్వహించి ఉమ్మడి జిల్లా స్థాయి పంపే క్రీడాకారులను ఎంపిక చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు SGF సెక్రటరీగా ఎన్నికైన శ నర్ర శ్రీనివాసరెడ్డి ని మరియు డీఈఓ రమేష్ కుమార్ ని సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొలాస మల్లేశం మరియు డివైఎస్ఓ అజ్మీరా రామ్ దాస్ మరియు వ్యాయామ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం:** తల్లిపాలు బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి ఉంటుంది తల్లి బిడ్డకు అమృతం లాంటిది పుట్టిన గంట నుండి ఆరు నెలల నిండే వరకు తల్లిపాలు మాత్రమే త్రాగించాలి అని సోమవారం హనుమాజి పల్లి గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఈసర్ సుల్తానా, గర్భిణి లకు తల్లులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పిల్లలకు అక్షరాభ్యాసం చేయడం జరిగింది గ్రామ ప్రత్యేక అధికారి స్నేహ, జ్యోతి కార్యదర్శి మహేందర్, అంగన్వాడీ టీచర్లు హేమలత, నిర్మల, ఆశ వర్కర్ రజియా సుల్తానా గర్భిణీలు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

- వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలను పరిష్కరించాలి
- కళాశాలలో బాలురకు టాయిలెట్లు నిర్మించాలి
- విద్యార్థులకు ల్యాబ్ లు నిర్మించాలి
- ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ డిమాండ్




**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ వేములవాడ:** వేములవాడ పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ అన్నారు. సోమవారం రోజున కళాశాలకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని వర్షం కొడితే కళాశాల ఆవరణ మొత్తం నీటితో నిండిపోతుందని బాయ్స్ కి టాయిలెట్లు కూడా లేని పరిస్థితి ఉందని మూత్ర శాల లేకపోవడం ద్వారా బ్రేక్ టైం లో బయటకు వెళ్లాల్సి వస్తుందని అన్నారు. అదేవిధంగా ల్యాబ్ సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తరగతి గదిలో విద్యార్థులకు ఫ్యాన్స్, లైట్స్ లేనటువంటి పరిస్థితి ఉందని వెంటనే సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అలాగే స్కాలర్షిప్స్ పెండింగ్ లో ఉండటం వల్ల ఇబ్బందులు పడాల్సి వస్తుందని వెంటనే పెండింగ్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు లేనియెడల ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి భరత్, శివ, అనిల్, చందు, శివరామకృష్ణ, రిజ్వాన, నవ్య, నేహా, శృతి, తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్స్ విద్యార్థులని చిన్నచూపు చూస్తే సహించబోము

## - బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్




**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ సిరిసిల్ల:** భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గల తెలంగాణ భవన్లో సోమవారం రోజున విలేకరుల సమావేశం నిర్వహించారు. రవి గౌడ్ మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రాష్ట్రంలో ఉన్న సాంఘిక సంక్షేమ, ఏకలవ్య వసతి గృహాల్లో సరియైన ఆహారం అందివ్వక సరియైన మౌలిక వసతులు కల్పించకపోవడం వల్ల బడుగు బలహీన పేద విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని మొన్నటి రోజున మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం నామలపాడు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఉడకని అన్నం, పురుగులు రాళ్లు ప్రత్యక్షం అయ్యాయని నీళ్ల చారు అందిస్తున్నారని ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను చిన్నచూపు చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు భోజనం తినలేక పోతున్నామని ఉడకని అన్నం తింటే కడుపునొప్పి వస్తుందని తమ తల్లి తండ్రుల వద్ద ఏడుస్తూ అరిగోసలు పడుతున్నారని విద్యార్థులను వసతి గృహాల్లోకి పంపడానికి తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారని వెంటనే విద్యాశాఖ మంత్రిని, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిని నియమించి విద్యార్థులకు వసతి గృహాల్లో సరియైన మౌలిక సదుపాయాలు కల్పించాలని వారికి న్యాయమైన ఆహారం ఇవ్వాలని డిమాండ్ చేసారు. అంతేకాకుండా నెల రోజుల నుంచి త్రాగునీరు లేక స్నానాలకు కూడా నీరు లేక విద్యార్థులు స్నానాలు కూడా చేయడం లేదని మరుగుదొడ్లు అపరిశుభ్రంగా మారి కంపు కొడుతున్నాయని అనారోగ్యాలకు గురవుతున్నారని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే శాశ్వత పరిష్కారం చూపించాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, నాయకులు కోడం వెంకటేష్, కోడి రోహిత్, సాయి, కోలాపురం అరవింద్, బైరగొని హర్షిత్, అభిషేక్, నవీన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.


# అన్నపూర్ణ రిజర్వాయర్ లోకి నీటి పంపింగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**తెలంగాణా క్యాపిటల్ న్యూస్ ఇల్లంతకుంట:** అన్నపూర్ణ రిజర్వాయర్ లోకి నీటి పంపింగ్ ను మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం ప్రారంభించారు ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ: ఈసారి ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడం వల్ల ఎగువన ఉన్న ప్రాజెక్టు ల నుండి నీటి పంపింగ్ చేయబడుతుందని అన్నపూర్ణ రిజర్వాయర్ ని నింపి ఇక్కడి ప్రాంత ప్రజలకు నీరు అందించిన తర్వాతనే దిగువకు నీటి ని పంపించాలని ఇరిగేషన్ శాఖ ఉన్నతధికారుల దృష్టికి తీసుకెళ్లారు గత యాసంగి లో ఇక్కడ నీటి ఇతర ప్రాజెక్టులకు పంపించడం రైతులకు ఇబ్బంది జరిగింది కాబట్టే మళ్ళీ అటువంటి తప్పు జరగకుండా చూడాలని అధికారులని అదేశించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ వెంకట రమణ రెడ్డి ఇరిగేషన్ శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గంగాధర నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గంగాధర:** కరీంనగర్ జిల్లా గంగాధర మండల నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని గౌరవ అధ్యక్షుడు రాళ్ల బండి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా జారతి రాజిరెడ్డి, ఉపాధ్యక్షులుగా కట్ల మల్లేశం, మేడి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా బేతి గంగాధర్, జాయింట్ సెక్రటరీగా నమిలికొండ తిరుపతి, కోశాధికారిగా సి హెచ్ వీర నర్సయ్య, ప్రచార కార్యదర్శిగా మహమ్మద్ నాజర్, అధికార ప్రతినిధిగా బూరుగు ప్రభాకర్, ముఖ్య సలహాదారులుగా జె.గోపాల్ రెడ్డి, చిందం రాజమౌళి, ముచ్చె రవి, జోగు సాగర్, మంద వేణు గోపాల్, కార్యవర్గ సభ్యులుగా నలుముచు హరికిషన్, దూస సురేందర్, జి.రాజేశం, బి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

మంగళవారం, ఆగస్టు 6, 2024

## వర్గీకరణ తీర్పు... నెక్ట్స్ ఏంటీ

ఎస్సీ, ఎస్టీలను వర్గీకరించే అధికారం రాష్ట్రాలకు ఉందా అనే అంశంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పు చెప్పింది. దీనిపై 23 పిటిషన్లు దాఖలు కాగా, ఈ ఏడాది ఫిబ్రవరిలో సీజేఐ నేతృత్వంలో రాజ్యాంగ ధర్మాసనం మూడు రోజులు సుదీర్ఘ వాదనలు విన్నది. విచారణ పూర్తి చేసింది ఎట్టకేలకు తీర్పు వెలువరించింది. వర్గీకరణ అంశం చాలా ఏళ్లుగా డిమాండ్ ఉంది.. న్యాయస్థానంలోనూ పెండింగ్‌లో ఉంది. తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ కోసం సుధీర్ఘ పోరాటమే జరుగుతోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణలో ఏర్పాటు చేసిన సభలో ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. ఈమేరకు సుప్రీకోర్టుకు కేంద్రం తరపున విన్నవిస్తామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణను న్యాయమైన డిమాండ్‌గా పేర్కొన్నారు. దీంతో ఎన్నికల్లో మాదిగ సామాజికవర్గం మద్దతు బీజేపీకే ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ పిలుపునిచ్చారు. అసెంబ్లీతోపాటు, లోక్‌సభ ఎన్నికల్లోనూ మాదిగలు బీజేపీకి అనుకూలంగా ఓటువేశారు. హైదరాబాద్ సభలో చెప్పినట్లుగానే మోదీ వర్గీకరణపై నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తాజాగా సుప్రీం కోర్టు కూడా వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం గమనార్హం. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తరగతుల్లో (ఎస్టీ) వర్గీకరణ అంశంపై ఏడుగురు సభ్యుల సుప్రీం కోర్టు ధర్మాసనం సుదీర్ఘ విచారణ తర్వాత సంచలనమైన తీర్పు వెల్లడించింది. 6?1 తేడాతో వర్గీకరణను సమర్థించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో వాదనలు పూర్తి చేసిన ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది. తాజాగా గురువారం తీర్పు వెల్లడించింది. వర్గీకరణ సమంజసమేనని స్పష్టం చేసింది. అయితే, ధర్మాసనంలోని జస్టిస్ బేలా త్రివేది మాత్రం వర్గీకరణకు వ్యతిరేకంగా తీర్పు రాశారు. ఉప?వర్గీకరణ సాధ్యం కాదని అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉంటే.. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకే ఉందని సీజేఐ జస్టిస్ డీవై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. స్టేట్ ఆఫ్ పంజాబ్ వర్సెస్ దవిందర్ సింగ్ కేసులో తొలుత ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారణ చేపట్టింది. 2020లో దీనిని విస్తృత ధర్మాసనానికి నివేదించింది. వర్గీకరణ అనుమతించదగినది కాదని ఈవీ చిన్నయ్య వర్సెస్ స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కేసులో కో?ఆర్డినేట్ ధర్మాసనం ఇచ్చిన తీర్పును పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఈ నేపథ్యంలో జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఫిబ్రవరిలో మూడు రోజులు వరుసగా విచారణ పూర్తిచేసి.. తీర్పు వాయిదా వేసింది. ఇక తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమిస్తోంది. రెండు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలు ఉన్నాయి. వీటిలో మాల, మాదిగ ప్రధానమైనవి. ఎస్సీల్లో మాల సామాజికవర్గానికి చెందినవాళ్లు సామాజికంగా, విద్యాపరంగా ముందజంలో ఉన్నారు. వారి జనాభా మాదిగలతో పోలిస్తే, చాలా తక్కువ. అయినా ఎస్సీ రిజర్వేషన్లన్నీ వారే అనుభవిస్తున్నారంటూ మాదిగ, దాని ఉప కులాలు ఆరోపిస్తున్నాయి. ఎస్సీ రిజర్వేషన్లపై అధ్యయనం కోసం 1965లో లాల్ బహదూర్ శాస్త్రి ప్రభుత్వం లోకూర్ కమిషన్‌ను నియమించింది. కమిషన్ నివేదిక మాదిగలు అన్యాయానికి గురవుతున్నట్టు తెలిపింది. 1996 సంవత్సంలో ఎస్సీ వర్గీకరణ కోసం మందకష్ణ మాదిగ నేతృత్వంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమాలు ప్రారంభించింది. దీంతో నాటి తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్ వేసింది. ఈ కమిషన్ నివేదిక ప్రకారం.. 2002లో నాటి ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించింది. మొత్తం 15 శాతంలో మాదిగ దాని ఉప కులాలకు 7 శాతం, మాల, దాని ఉప కులాలకు 6 శాతం, ఇతర కులాలకు 2 శాతం వర్గీకరించి అమలు చేసింది. అయితే ఎస్సీ వర్గీకరణ అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో ఆ రిజర్వేషన్లు కాస్తా రద్దయ్యాయి. 2008 లో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి వర్గీకరణపై అధ్యయనం చేయడానికి ఉషా మెహ్రా కమిషన్ వేసింది. ఆ కమిషన్ నివేదిక ప్రకారం కూడా ఎస్సీల్లో మాదిగలు వెనుకబడి ఉన్నారని తేల్చింది. . విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అవసరమని పేర్కొన్న చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం దీనివల్ల ఎస్సీ ఎస్టీలోని వెనుకబడిన కులాలకు లబ్ధి చేకూరుతుందని అభిప్రాయపడింది. కాగా.. సుప్రీంకోర్టు తీర్పుతో మంద కృష్ణమాదిగ భావోద్వేగానికి గురయ్యారు.. మీడియా ఎదుట కంటనీరు పెట్టుకున్న మంద కృష్ణ.. తమ 30 ఏళ్ల పోరాటానికి న్యాయం జరిగిందంటూ వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని బతికించిందంటూ పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ వర్గీకరణ ప్రక్రియ వేగవంతానికి ప్రధాని మోదీ చొరవ తీసుకున్నారని మందకృష్ణ పేర్కొన్నారు. అమిత్‌షా, వెంకయ్యనాయుడు, కిషన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. వర్గీకరణ చేసేలా చూసిన చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలంటూ పేర్కొన్నారు. ఈ విజయాన్ని అమరులకు అంకితం ఇస్తున్నామని.. రిజర్వేషన్ల సిస్టమ్ ఇప్పుడు రెండో అడుగు వేయబోతుందని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో వర్గీకరణ అనివార్యమని పేర్కొన్న మందకృష్ణ.. వర్గీకరణకు సంబంధించిన జీవోలు వచ్చిన తర్వాతే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమడ్ చేశారు. ఉద్యోగ నోటిఫికేషన్లు సరిచేసుకోవాల్సిన అవసరం ఉందని.. రీనోటిఫికేషన్లు ఇవ్వాలని మందకృష్ణ మాదిగ కోరారు.. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విజయోత్సవ సభ నిర్వహిస్తామని.. తమకు సహకరించినవారి కోసం అభినందన సభ ఏర్పాటు చేస్తామంటూ మందకృష్ణ కోరారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేయడానికి వర్గీకరణ ఒక్కటే మార్గమని సూచించింది. దీనికి పార్లమెంట్‌లో చట్టం తేవడం ఒక్కటే మార్గం అని సూచించింది. ఎట్టకేలకు సుప్రీ కోర్టే ఎస్సీ, ఎస్టీల వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వెలువరించింది.

# బిజెపి పార్టీలో కొత్తగా నూతనంగా బాధ్యతలు

-బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చురాం ఆధ్వర్యంలో

-కాంగ్రెస్ పార్టీలో రెండు వర్గాలు ఏర్పడటం వల్ల

-బిజెపి వైపు ముగ్గు చూపిస్తున్న ప్రజలు



వనపర్తి (ఆగస్టు 5:


వనపర్తి జిల్లా బిజెపి కార్యాలయంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు బచ్చురాం అధ్యక్షతన కొందరికి నూతనంగా బాధ్యతలు చేపట్టారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనపర్తి జిల్లా బిజెపి అధ్యక్షులు డి.నారాయణ పాల్గొన్నారు. బచ్చురాము మాట్లాడుతూ వనపర్తి పట్టణంలో పార్లమెంట్ ఎన్నికల్లో 17 వేల ఓట్లు కు పైగా రావడం ద్వారా 26 వార్డులలో లీడ్ వచ్చిందని. కాంగ్రెస్ లో రెండు వర్గాలు ఉండటంవల్ల ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని కాంగ్రెస్ అంటే రజాకారుల పాలన కాబట్టి కాంగ్రెస్ కు ఓటు వేయనికే ప్రజల సిద్ధంగా లేరు టిఆర్ఎస్ నుంచి. బిఆర్ఎస్ వచ్చినప్పుడు తెలంగాణలో ఎవరికీ న్యాయం చేయలేదు మాజీ టిఆర్ఎస్ సీఎం కేసీఆర్ దళిత బందు అని చెప్పి మోసం చేసి దళితుల ఓట్లతోన గద్దెనెక్కిన దళితులను మర్చిపోయిండు తెలంగాణ రాష్ట్రంలో ఆర్ఎస్ ప్రవీణ్ ను తిట్టిన కేసీఆర్ ని మరి ఏ విధంగా పార్లమెంటు అభ్యర్థిగా నిలబెట్టిందో వారికి వారికి తెలియదు టిఆర్ఎస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల్లోనే ప్రజలు మరిచిపోయారని వారికి వ్యాఖ్యానించారు. బిజెపి రాష్ట్ర పిలుపుమేరకు అన్ని మండల గ్రామాల్లో సర్పంచ్ లను గెలిపించుకోవాలని మరి అదే విధంగా మున్సిపల్ కౌన్సిలర్ గెలిపించుకోవాలని సూచన చేశారు. సర్పంచులు కానీ జెడ్పిటిసిలు కానీ బాలేతమమై బిజెపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ఇన్చార్జి బి.శ్రీశైలం,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ వనపర్తి జిల్లా పరిషత్తు చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి, రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి వారి చేతుల మీదుగా కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు జిల్లా కార్యవర్గ సభ్యుడు కె రాము ,పట్టణ ప్రధాన కార్యదర్శిగా దంతోజి నవీన్ చారి, అరవింద్, పట్టణ కార్యదర్శిగా రణధీర్, ఓ బి సి మోర్చా పట్టణ అధ్యక్షుడిగా ఎన్ రవి కుమార్, దళిత మోర్చా పట్టణ అధ్యక్షుడి గా ఆకుపోగు చాణిక్య, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడిగా, సింగనమొని రాఘవేందర్ కమిటీలను నియమించారుఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కుమారస్వామి,ఎ సీతారాములు, జిల్లా కోశాధికారి భాసెట్టి శీను, మోర్చా రాష్ట్ర నాయకురాలు అలివేలమ్మ, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్ము శామ్యూల్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షులు రాధమ్మ, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి మామిళ్ళపల్లి రాయన్న సాగర్, దళిత మోర్చా సీనియర్ నాయకులు నారాయణ, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బాబురావు, డి సుబ్రహ్మణ్యం, పట్టణ ఉపాధ్యక్షులు పెద్ద మారి రాము, సీనియర్ నాయకులు గోపీనాథ్,రామకృష్ణ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

-స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాలు ఈ నెల 9 వరకు పక్కాగా చేపట్టాలి =ఇంటి పరిసరాలు,చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

-స్వచ్ఛ దనం- పచ్చదనం ర్యాలీ తో కార్యక్రమం ప్రారంభించిన గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీను





మహబూబ్ నగర్ (ఆగస్టు 5):

రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 5 నుండి చేపట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం ఆగస్టు 9 వరకు మహిళా స్వయం సహాయక సంఘాలు,యువత,గ్రామ పెద్దలను,ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం తో పక్కాగా చేపట్టి విజయవంతం చేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీను సూచించారు. సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి స్వచ్ఛ దనం - పచ్చ దనం ర్యాలీని వివిధ పార్టీలకు సంబంధించిన మండల గ్రామ నాయకులతో కలిసి ప్రారంభించిర్యాలీ లో పాల్గొన్నారు ప్రారంభమైన ర్యాలీ నీ గ్రామ చుట్టుముట్టు తిరిగి మళ్లీ ప్రభుత్వ పాఠశాల వద్దకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్యం, పచ్చదనం పెంచడమే లక్ష్యంగా చేపట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం ఆగస్టు 5 నుండి 9 వరకు రోజూ వారీ షెడ్యూల్ ప్రకారం ప్రణాళిక ననుసరించి పనులు చేపట్టాలని అన్నారు . చెత్త, వ్యర్థాల తొలగింపు, దోమల నిర్మూలన, నాలాల క్లీనింగ్, చెరువుల సంరక్షణ, వనమహోత్సవంను చేపట్టాలన్నారు. మొక్కలను నాటడం వలన పెరిగిన చెట్లు,పచ్చదనం తో పాటు మానవుడు జీవించడానికి ఆరోగ్య కరమైన వాతావరణం అందిస్తాయని అన్నారు. ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఇంటి దగ్గర వీధులు గ్రామపంచాయతీ సిబ్బంది సిబ్బంది శుభ్రం చేసిన తర్వాత ఇంటి నుండి చెత్త ను వీధుల్లో,డ్రైన్ లలో వేయరాదని అన్నారు. ఇంట్లో చెత్త,ప్లాస్టిక్,కొబ్బరి చిప్పలో నీరు నిలవ లేకుండా శుభ్రం గా ఉంచుకోవాలని అన్నారు. చెత్త,వ్యర్థ పదార్థాలు,నీరు నిల్వ వుంటే దోమలు వృద్ధి చెంది మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని అన్నారు. కనుక చెత్త,నీరు నిల్వ లేకుండా దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం చేయవద్దని,ప్లాస్టిక్ కవర్ లు వాడకుండా షాప్ ల నుండి క్లాత్ బ్యాగ్ లు, వాడాలని అన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల వలన భూమి లో భూగర్భ జలాలు కలుషితం అవుతాయని అన్నారు. జన్మ దినం, పెండ్లిండ్లు,ఇతర పంక్షన్ ల సందర్భంగా మొక్కను నాటాలని,చెట్లు పెరిగి ఆక్సిజన్ తో మన రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు .స్వచ్ఛ ధనం -పచ్చదనం ప్రతి 3 వ శనివారం కూడా నిర్వహించాలని అన్నారు. ఆంగన్ వాడి లలో పిల్లలకు స్థానం చేయడం, గోర్లు కత్తిరించడం,చేతులు శుభ్రం చేసుకోవడం వంటి వ్యక్తిగత పరిశుభ్రత నేర్పించాలని,వ్యాధులు రాకుండా వ్యక్తిగత పరిశుభ్రత ముఖం అన్నారు. ఈ సమావేశం లో మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ గండి టి నర్సింహులు వంకం యాదవ రెడ్డి మాల రఘు మాల ఆనందు కోస్గి యాదయ్య ఎండి కాజా పాషా. సిరి నర్సిరెడ్డి. ఫీల్డ్ అసిస్టెంట్ కోస్గి రాజు భూపతిరెడ్డి గొల్ల శ్రీనివాసులు శిల్పా రవి . ప్రభుత్వ అధికారులు. స్వయం సహాయక మహిళా సంఘ సభ్యులు, ఆంగన్ వాడి,ఆశా,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు

# తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన




బిజనపల్లీ (ఆగస్టు 5):

ఆగస్టు తల్లిపాలు బిడ్డలకు శ్రేష్టమైనవని సోమవారము పాలెం గ్రామపంచాయతీలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ ఎం రేణుకా దేవి. మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డలకు గంటలోపు ముర్రుపాలు త్రాగించాలని సూచించారు. తల్లిపాలు పట్టించడం వలన బిడ్డకు ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయని ఆవె తెలిపారు. ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందని అన్నారు. తల్లిపాలు చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యంతో పాటు శారీరక మానసిక ఎదుగుదలకు ఎంతో దోహదపడుతాయి అని అన్నారు అంగన్వాడి కేంద్రాలలో పంపిణీ చేసే పౌష్టికాహారము సద్వినియోగము చేసుకోవాలని గర్భిణీ లకు బాలింతలకు తెలిపారు 0-6 నెలల పిల్లలకి అనుబంధ పోషకాహారము గురించి వివరించారు. పుట్టినప్పటి నుండి ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని అన్నారు. అనంతరం వారికి అనుబంధాహారము పెట్టుకుంటూ పిల్లలకు రెండేళ్ల వరకు తల్లిపాలు కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ భాషా. %జూ% సందీప్. జూనియర్ అసిస్టెంట్ సువర్ణ. హెల్త్ సూపర్వైజర్ గోవర్ధన్. ఏఎన్ఎం గజవర్ధనమ్మ. అంగన్వాడి టీచర్లు ప్రభావతి. శశికళ. రజియా. విజయలక్ష్మి. ఆశ కార్యకర్తలు. మహిళా సంఘము గ్రూపు సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు అన్ని అరకొరే: ఏఐవైఎఫ్



ఆత్మకూర్ ఆగస్టు 5:

ఆత్మకూర్ బీసీ, ఎస్సీ బాలుర హాస్టల్ల విద్యార్థులకు అన్ని అరకొర మెటీరియల్ సరఫరా చేశారని ఏఐవైఎఫ్ పట్టణ కమిటీ అధ్యక్షులు బి. రవికుమార్, ప్రధాన కార్యదర్శి ఎండి యూసుఫ్ విమర్శించారు. సోమవారం ఆత్మకూరు పట్టణం వాల్మీకి నగర్ లోని బీసీ హాస్టల్ ను, ఇంద్ర కాలనీలోని ఎస్సీ హాస్టల్లను సందర్శించారు విద్యార్థుల వసతులను పరిశీలించారు. విద్యార్థుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు అనంతరం మాట్లాడారు. పాఠశాలు ప్రారంభమై రెండు నెలలు గడిచినా బీసీ హాస్టల్లో దుస్తులు, దుప్పట్లు, నోటుబుక్కులు, ఇవ్వలేదన్నారు. ప్లేట్లు కొందరికి మాత్రమే ఇచ్చారని, మరికొందరికి పంపిణీ చేయలేదు అన్న. పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యవంతంగా లేదని విద్యార్థులు చెప్పారన్నారు. ఎస్సీ హాస్టల్లో నోటు పుస్తకాలు వచ్చిన ఇంతవరకు పంపిణీ చేయలేదన్నారు. బ్యాగులు కూడా ఇవ్వలేదన్నారు. భోజనం పరవాలేదని చెప్పారన్నారు. ప్రభుత్వం వెంటనే హాస్టల్ విద్యార్థులకు అవసరమైన వస్తువులను అందజేయాలని, లేదంటే విద్యార్థులతో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఏఐవైఎఫ్ ఆత్మకూర్ పట్టణ నాయకులు సమీర్, జిలాని, చరణ్, పాష, వసీం తదితరులు పాల్గొన్నారు.

# మగనూర్ మండల కేంద్రంలో శ్రీ.లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో మగనూరు మండల బిజెపి అధ్యక్షుడు నారాయణ అధ్యక్షతన మాగనూరు బిజెపి కార్యవర్గ సమావేశం




మాగనూరు ఆగస్టు 5:

బీజేపీ మండల కార్యవర్గ సమావేశనికి ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎప్పటికప్పుడు నిలదీస్తూ మరియు రాబోయే గ్రామ పంచాయితీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను బీజేపీ కైవసం చేసుకునే విధంగా చూడాలని దిశ నిర్దేశం చేసినబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీ.కొండయ్య ఈ కార్యక్రమంలో బీజేపీ కన్వీనర్ కర్నే స్వామి బీజేపీ సీనియర్ నాయకులు సోమ్ శేఖర్ గౌడ విద్య సాగర్ శంకరోల రవి జయన్నద్ రెడ్డి కనక రాజు అశోక్ గౌడ మరియు మాజీ ఎంపి.టీ.సీలు సర్పంచ్ లు బీజేపీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ముంబైలో బుద్ధుడి సింబల్స్ భవ్య ప్రదర్శన



ముంబై యూనివర్సిటీ ఆఫ్ పాళీ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో తథాగత్ “బుద్ధుడి సింబల్” పై భవ్య ప్రదర్శన ముంబై వర్లీలోని నెహ్రూ సెంటర్ ఆర్ట్ గ్యాలరీలో నిర్వహించారు. గత 30జూలై నుంచి ఆగస్టు 5వరకు ఎనిమిది రోజుల పాటు సమస్త ముంబైకర్ల కోసం ఏర్పాటు చేశారు. ఇందులో ముఖ్యంగా బుద్ధుడి ఇమేజెస్ కాకుండా ఆయన సింబల్స్ లను ఉపయోగిస్తూ అనేక చిత్రపటాలను చిత్రీకరించారు. ఈ సింబల్స్ ద్వారా ఆయన నిర్వహించిన ఆధ్యాత్మిక స్పిరకల్స్ లను సూటిగా అర్థమయ్యేటట్లు కళాకారులు తమ కలానికి పదును పెట్టారు. ప్రధానంగా లైఫ్ ఆఫ్ బుద్ధ, మిరాకిల్ ఆఫ్ బుద్ధ, అరూపలోక (రూపం లేని) మైండ్ ఎక్స్ ప్రెషన్ విధానం, అశోక సింబల్స్ ఆఫ్ ఎనిమల్స్ తదితర అంశాలపై పెయింటింగ్స్ రూపొందించారు. ఇట్టి పెంట్టింగ్స్ లను వీక్షించడానికి నగరంలోని అశేష కళాభిమానులు వచ్చారని ప్రొఫెసర్ ప్రజ్ఞా గణార్, ప్రొఫెసర్ సందీప్ భగత్, డాక్టర్ యోజన భగత్ హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ ఆఫ్ పాళీ ముంబై యూనివర్సిటీకి చెందినవారు పేర్కొన్నారు. ప్రత్యేకంగా బాంగ్లదేశం నుంచి భంతే బోధిమిత్ర, సిద్ధార్థ్ కాలేజీ ప్రొఫెసర్ విజయ్ మొహితే, మెడిటేషన్ టీచర్ ధమ్మచారి బోధిసేన్, ఉపాసకులు దాసరి కృష్ణమూర్తి, మూల్ నివాసి మాలజీ పాల్గొన్నారు.

సినిమాస్కోప్

# శివం భజేకు ప్రశంసలు......!



శివం భజేకు ప్రశంసలుగంగా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ మీద అప్సర్ దర్శకత్వంలో అశ్విన్ బాబు హీరోగా, దిగం గనా సూర్యవంశీ హీరో యిన్‌గా నటించిన చిత్రం 'శివం భజే'. ఈ చిత్రం శుక్రవారం విడుదలై మంచి రెస్పాన్స్‌ను దక్కించుకుంది. ఈ చిత్రంపై మీడియా, ఆడియెన్స్ ప్రశంసలు కురిపించింది. ఈ నేపథ్యంలో మేకర్స్ నిర్వహించిన సక్సెస్‌మీట్‌లో హీరో అశ్విన్ బాబు మాట్లాడుతూ, 'సినిమాను చూసిన ప్రతీ ఒక్కరూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

ఇంటర్వెల్, క్లైమాక్స్ సీన్‌లకు గూస్ బంప్స్ వస్తున్నాయని చెబుతున్నారు. నేను ఇంకెన్ని చిత్రాలు చేసినా నా కెరీర్‌లో ది బెస్ట్ చిత్రంగా నిలుస్తుంది' అని అన్నారు. 'టీమ్ అందించిన సహకారంతోనే సినిమా ఇంత బాగా వచ్చింది. మా చిత్రాన్ని ఆదరిస్తున్న ఆడియెన్స్‌కు థ్యాంక్స్' అని డైరెక్టర్ అప్సర్ చెప్పారు. నిర్మాత మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ, 'ఈ సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థ్యాంక్స్.

మా చిత్రాన్ని ఆడియెన్స్‌కు చేరువ చేసిన మీడియాకు, ఇంత బాగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు. సినిమా చూసిన ప్రతి ఒక్కరూ బాగుందని అభినందిస్తున్నారు' అని తెలిపారు.

# విష్ణు ప్రియ.. లేటెస్ట్ కామెంట్స్?




తెలుగు బుల్లితెరపై ఎన్నో షో లకి యాంకర్ గా వ్యవహరించి ఎంతో మంది బుల్లి తెర అభిమానులను సంపాదించుకున్న నటి విష్ణు ప్రియ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఈమె యాంకరింగ్ ద్వారా మంచి గుర్తింపును సంపాదించుకొని ఆ తర్వాత సినిమాలలో , వెబ్ సిరీస్లలో కూడా అవకాశాలను దక్కించుకుంది. కొంత కాలం క్రితం ఈ బ్యూటీ జేడీ చక్రవర్తి ప్రధాన పాత్రలో రూపొందిన దయ అనే వెబ్ సిరీస్ లో కీలకమైన పాత్రలో నటించింది.

ఈ వెబ్ సిరీస్ కూడా సూపర్ సక్సెస్ కావడంతో దీనితో ఈమెకు మంచి గుర్తింపు కూడా లభించింది. ఇకపోతే ఈ బ్యూటీ ఎక్కువగా సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉంటూ వస్తుంది. అలాగే ఎప్పటికప్పుడు తనకు సంబంధించిన హాట్ ఫోటో షూట్ లను నిర్వహించి వాటిని తన సోషల్ మీడియా అకౌంట్ లో పోస్ట్ చేస్తూ ఉంటుంది. అందులో భాగంగా ఇప్పటికే విష్ణు ప్రియ కు సంబంధించిన అనేక హాట్ ఫోటోలు సోషల్ మీడియాలో అదిరిపోయే రేంజ్ లో వైరల్ అయిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇకపోతే తెలుగు బిగ్ బాస్ ప్రారంభం కానుంది అంటే చాలు విష్ణు ప్రియ అందులోకి ఎంట్రీ ఇవ్వబోతుంది అని అనేక వార్తలు వస్తూ ఉంటాయి. అందులో భాగంగా ఈమె కొంత కాలం క్రితం మీరు బిగ్ బాస్ లోకి వెళతారా అని కొంత మంది మీడియా వారు ప్రశ్నించగా నేను బిగ్ బాస్ లోకి ఎన్ని కోట్లు ఇచ్చినా వెళ్ళను , నాకు పెద్దగా ఇంట్రెస్ట్ లేదు అని సమాధానం ఇచ్చింది. ఇకపోతే మరికొన్ని రోజుల్లో బిగ్ బాస్ తెలుగు సీజన్ 8 ప్రారంభం కాబోతోంది. ఇందులోకి విష్ణు ప్రియ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు వార్తలు వచ్చాయి.

ఈ వెబ్ సిరీస్ కూడా సూపర్ సక్సెస్ కావడంతో దీనితో ఈమెకు మంచి గుర్తింపు కూడా లభించింది. ఇకపోతే ఈ బ్యూటీ ఎక్కువగా సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉంటూ వస్తుంది. అందులో భాగంగా ఈమె కొంత కాలం క్రితం మీరు బిగ్ బాస్ లోకి వెళతారా అని కొంత మంది మీడియా వారు ప్రశ్నించగా నేను బిగ్ బాస్ లోకి ఎన్ని కోట్లు ఇచ్చినా వెళ్ళను , నాకు పెద్దగా ఇంట్రెస్ట్ లేదు అని సమాధానం ఇచ్చింది.

# క్లాస్ డైరెక్టర్ మల్టీస్టారర్ మూవీ...?






తెలుగు సినీ పరిశ్రమలో చాలా సంవత్సరాల క్రితం నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, కృష్ణ, శోభన్ బాబు లాంటి హీరోలు చాలా శాతం మల్టీస్టారర్ మూవీలలో నటించారు.

ఇక వీరి కాలం పూర్తి అయిన తర్వాత చాలా వరకు మల్టీస్టారర్ సినిమాలు తెలుగులో తగ్గాయి. ఇక మళ్లీ ఆ ట్రెండ్ ను మొదలు పెట్టింది వెంకటేష్ , మహేష్ బాబు. వీరిద్దరూ చాలా కాలం తర్వాత తెలుగులో భారీ మల్టీస్టారర్ సినిమాలో కలిసి నటించారు. వీరు కలిసి నటించిన సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు అనే మల్టీస్టారర్ మూవీ అద్భుతమైన విజయం సాధించడంతో ఆ తర్వాత నుండి మళ్లీ తెలుగులో భారీ మల్టీస్టారర్ మూవీల ట్రెండ్ మొదలు అయింది.

ఇకపోతే ఇప్పటికే తెలుగులో ఎన్నో భారీ మల్టీస్టారర్ సినిమాలు వచ్చాయి. అందులో చాలా వరకు మంచి విజయాలను కూడా అందుకున్నాయి. ఇకపోతే తెలుగులో ఇలాంటి భారీ మల్టీస్టారర్ మూవీనే మరొకటి రాబోతున్నట్లు తెలుస్తోంది. అసలు విషయం లోకి వెళితే ... టాలీవుడ్ ఇండస్ట్రీ లో అదిరిపోయే రేంజ్ క్రేజ్ ఉన్న సీనియర్ స్టార్ హీరోలలో నందమూరి నట సింహం బాలకృష్ణ ఒకరు. ఇకపోతే తెలుగులో మంచి గుర్తింపు కలిగిన యువ నటులలో రామ్ పోతినేని ఒకరు.


వీరిద్దరితో ఒక భారీ మల్టీస్టారర్ మాస్మూవీ ని మహేష్ బాబు అనే దర్శకుడు రూపొందించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ దర్శకుడు కొంత కాలం క్రితం నవీన్ పోలిశెట్టి హీరోగా అనుష్క శెట్టి హీరోయిన్ గా మిస్ శెట్టి మిస్టర్ శెట్టి అనే క్లాస్ ఎంటర్టైనర్ మూవీని రూపొందించాడు.

# దేవరకొండల పోస్టర్‌పై రష్మిక ఫైర్...!



విజయ్ దేవరకొండ హీరోగా జెర్సీ డైరెక్టర్ గౌతం తిన్ననూరి డైరెక్షన్ లో వస్తున్న సినిమా నుంచి లేటెస్ట్ గా ఒక పోస్టర్ రిలీజైంది. విజయ్ దేవరకొండ నుంచి రాబోతున్న మాస్ యాక్షన్ మూవీగా విడి 12వ సినిమాపై సూపర్ బజ్ ఏర్పడింది. సినిమాలో విజయ్ దేవరకొండ ఆర్మీ ఆఫీసర్ గా కనిపిస్తాడని టాక్. ఈ సినిమా నుంచి పోస్టర్ వదలగానే రష్మిక మందన్న నుంచి ఒక క్రేజీ కామెంట్ వచ్చింది. విడి 12వ సినిమా పోస్టర్ ఇలా రిలీజ్ అయ్యిందో లేదో అలా రష్మిక మ్యాడ్ నెస్ అంటూ ఫైర్ సింబల్ ని కామెంట్ పెట్టింది.

# అలాంటి ప్రశ్నలకు గట్టిగా స్పందించిన టబు..?



మోస్ట్ బ్యూటిఫుల్ అండ్ వెరీ టాలెంటెడ్ నటి మనలలో ఒకరు అయినటువంటి టబు గురించి ప్రత్యేకంగా తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేయాల్సిన అవసరం లేదు.

ఈమె ఇప్పటికే ఎన్నో బ్లాక్ బస్టర్ తెలుగు మూవీలలో హీరోయిన్ గా నటించి చాలా సంవత్సరాల పాటు టాలీవుడ్ ఇండస్ట్రీ లో టాప్ హీరోయిన్ లలో ఒకరిగా కెరియర్ ను కొనసాగించింది. ఇకపోతే ప్రస్తుతం ఈ బ్యూటీ తెలుగులో అప్పుడప్పుడు కొన్ని సినిమాలలో నటిస్తోంది. ఈమె తన ఫుల్ ఇంట్రెస్ట్ ను హిందీ ఇండస్ట్రీ పై పెట్టింది. అందులో భాగంగా ఈమె ప్రస్తుతం వరుస హిందీ సినిమాలలో నటిస్తూ వస్తుంది. కొంత కాలం క్రితమే టబు "క్రూ" అనే సినిమాలో నటించింది. ఈ మూవీ అద్భుతమైన విజయాన్ని అందుకుంది. తాజాగా ఈ బ్యూటీ ఔర్ మే కహా దమ్ థా అనే సినిమాలో నటించింది. ఈ సినిమా ఈ శుక్రవారం థియేటర్లలో విడుదల కానుంది. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర:

పడిన నేపథ్యంలో టబు ఈ సినిమా ప్రమోషన్లలో చాలా బిజీగా పాల్గొంటుంది. అందులో భాగంగా తాజాగా ఈమె ఓ ప్రమోషన్లలో పాల్గొంది. అందులో ఈమెకు బాలీవుడ్ లో ఉన్న పారితోషకం వ్యత్యాసాలపై ప్రశ్న ఎదురయింది. దీనిపై ఈమె స్పందిస్తూ ... ఎందుకు పారితోషకం గురించి సంబంధించిన ప్రశ్నలు తరచూ నటీమణులనే అడుగుతుంటారు.

నిర్మాతలను కూడా ఇదే ప్రశ్న అడగవచ్చు కదా. అలాగే మీకెందుకు ఎక్కువ పారితోషకాలు ఇస్తున్నారు అని హీరోలను కూడా మీరు అడగవచ్చు కదా. అలా చేస్తే ఈ విషయంలో ఎన్నో మార్పులు వస్తాయి అని టబు తాజాగా బాలీవుడ్ ఇండస్ట్రీలో పారితోషకల వ్యత్యాసాల గురించి స్పందించింది.

# నెక్స్ట్ లెవెల్ ప్లానింగ్‌తో సమంత..?



సౌత్ స్టార్ హీరోయిన్ గా తిరుగు లేని క్రేజ్ తెచ్చుకున్న సమంత కెరీర్ మధ్యలో ఎన్ని అవాంతరాలు వచ్చినా వాటిని దాటుకుంటూ సినిమాలు చేస్తూ వచ్చింది. సమంత ఏం చేసినా సంథింగ్ స్పెషల్ అనిపించేలా ఉంటుందని ఆమె ఫ్యాన్స్ నమ్ముతారు. ఈ క్రమంలో బాలీవుడ్ వెళ్లి అక్కడ వెబ్ సీరీస్ చేసిన సమంత ఇప్పుడు సిటాడెల్ హనీ బనీ సీరీస్ తో రాబోతుంది. ఈ సీరీస్ తో బాలీవుడ్ లో మరోసారి తన సత్తా చాటాలని చూస్తుంది సమంత. ఈ సీరీస్ టీజర్ రిలీజ్ టైం లో సమంత గ్లామర్ షో బాలీవుడ్ మీడియా అంతా డిస్కస్ చేసేలా చేసింది. ఇదిలాఉంటే సమంత ప్రస్తుతం మా ఇంటి బంగారం అనే సినిమా చేస్తుంది. ఆ సినిమా హీరోయిన్ మాత్రమే కాదు నిర్మాతగా కూడా కొత్త బాధ్యత మీద వేసుకుంది అమ్మడు. ఇదే కాదు సమంత పెద్ద ప్లానింగ్ తోనే నిర్మాణ రంగంలోకి దిగిందని టాక్. సమంత మరో రెండు సీరీస్ లను నిర్మించేలా ప్లాన్ చేస్తుందట. సిటాడెల్ సీరీస్ రిలీజ్ అవ్వగానే ఆ ప్రాజెక్ట్ ల గురించి అనౌన్స్ చేస్తుందని తెలుస్తుంది. రాజ్ అండ్ డీకే లతోనే సమంత వెబ్ సీరీస్ లు చేయబోతుందని టాక్. ఫ్యామిలీ మ్యాన్ 2 సీరీస్ తో రాజ్ అండ్ డీకే తో కలిసి పనిచేసిన సమంత వారి టాలెంట్ నచ్చి వారు అడిగితే చాలు కాదనకుండా చేస్తుంది. ఇక ఇప్పుడు బంగారం సినిమా తర్వాత మళ్లీ ఆ ఇద్దరి డైరెక్షన్ లోనే సీరీస్ నటించి నిర్మించేందుకు రెడీ అవుతుందట. సమంత ప్లానింగ్ చూసి ఆమె ఫ్యాన్స్ కూడా షాక్ అవుతున్నారు. సమంత ఏం చేసినా సంథింగ్ స్పెషల్ అనిపించేలా ఉంటుందని ఆమె ఫ్యాన్స్ నమ్ముతారు.

ఈ క్రమంలో బాలీవుడ్ వెళ్లి అక్కడ వెబ్ సీరీస్ చేసిన సమంత ఇప్పుడు సిటాడెల్ హనీ బనీ సీరీస్ తో రాబోతుంది.

# గ్యాంగ్‌స్టర్ అంటే ఇష్టం!



సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉండే మలయాళ కథానాయిక మాళవిక మోహనన్. తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ప్రేక్షకులను అలరించిన ఈమె.. త్వరలో ప్రభాస్ సరసన 'రాజాసాబ్'తో తెలుగులో అడుగుపెట్టనుంది. తాజాగా సామాజిక మాధ్యమాల వేదికగా తన అభిమానులతో ముచ్చటించింది. ఎలాంటి జానర్‌లో నటించాలని ఉందని ఓ అభిమాని అడిగిన ప్రశ్నకు...'నాకు యాక్షన్ డ్రామాలంటే ఇష్టం. భవిష్యత్తులో ఓ గ్యాంగ్‌స్టర్ తరహా పాత్రలో నటించాలనుంది. ప్రతినాయిక ఛాయలున్న పాత్రల్లో కనిపించడం అంటే నాకు ఆసక్తి ఎక్కువ' అంటూ బదులిచ్చింది. విక్రమ్‌తో కలిసి నటించడంపై...'

విక్రమ్‌ని మొదటిసారి కలిసినప్పుడు భయంగా అనిపించింది. ఆయనతో యాక్షన్ సీక్వెన్స్‌లు చేసేటప్పుడు కొంచెం ఇబ్బంది పడ్డా. కానీ ఆ విషయంలో విక్రమ్ నాకెంతో స్వేచ్ఛనిచ్చారు. ఆయన లేకుండా 'తంగలాన్' ప్రయాణాన్ని ఊహించుకోలేను. ఈ చిత్రం తర్వాత ఆయనపై మరింత గౌరవం పెరిగింది' అంటూ విక్రమ్ పట్ల తన అభిమానాన్ని పంచుకుంది మాళవిక. విక్రమ్ నటించిన 'తంగలాన్'లో కీలక పాత్రలో కనిపించనుంది మాళవిక. ఈ చిత్రం ఈ నెల 15న విడుదల కానుంది. ఈ నెల 4న మాళవిక పుట్టినరోజు కూడా.

'సర్దార్'తో ప్రేక్షకుల్ని థ్రిల్ చేశారు కథానాయకుడు కార్తి.. దర్శకుడు పీఎస్ మిత్రన్. ఇప్పుడీ విజయవంతమైన చిత్రానికి కొనసాగింపుగా 'సర్దార్ 2' సిద్ధమవుతోంది. కార్తి – మిత్రన్ కలయికలో రూపొందుతోన్న ఈ సినిమాని ఎస్.లక్ష్మణ్ కుమార్ నిర్మిస్తున్నారు. ఎస్.జె.సూర్య కీలక పాత్ర పోషిస్తున్నారు.

# ఒకప్పుడు స్టార్ డైరెక్టర్ కష్టాలు..?

సినీ పరిశ్రమలో ఒక సమయంలో అద్భుతమైన విజయాలను అందుకొని స్టార్ డైరెక్టర్ల స్థాయికి వెళ్ళిన వారు కూడా ఆ తర్వాత కాలంలో వరస అపజాయలను అందుకోవడం వల్ల వారు తెరకెక్కించే సినిమాలపై ప్రేక్షకుల్లో పెద్దగా అంచనాలు ఉండవు. అలాంటి పరిస్థితులను ఇప్పటికే సినీ పరిశ్రమలో ఎంతో మంది దర్శకులు ఎదుర్కొన్నారు. ఇక ప్రస్తుతం ఆ పరిస్థితులలోనే విజయ్ భాస్కర్ కూడా ఉన్నారు.

ఈయన కెరియర్ ప్రారంభించిన కొత్తలో అనేక విజయాలను అందుకున్నాడు. ఈయన తెలుగు సినీ పరిశ్రమలో అద్భుతమైన విజయం అందుకున్నటువంటి నువ్వే కావాలి, నువ్వు నాకు నచ్చావ్, మన్మధుడు, మల్లీశ్వరి, లాంటి బ్లాక్ బాస్టర్ సినిమాలకు దర్శకత్వం వహించాడు. ఈ సినిమాలు అద్భుతమైన విజయాలు అందుకోవడం వల్ల ఈయన క్రేజ్ తెలుగు సినీ పరిశ్రమలో అద్భుతమైన స్థాయిలో పెరిగిపోయింది.

ఆ తర్వాత ఈయనకు అనుకున్నంత స్థాయి విజయాలు దక్కలేదు. ఈయన అద్భుతమైన ఫామ్ లో ఉన్న సమయంలో మెగాస్టార్చిరంజీవి హీరోగా భూమిక చావ్లా, సమీరా రెడ్డి హీరోయిన్లుగా జై చిరంజీవ అనే సినిమాను తెరకెక్కించాడు. ఈ సినిమా అనుకున్నంత స్థాయి విజయం అందుకోలేదు. ఇక ఆ



తర్వాత నుండి ఈయనకు ఎక్కువ శాతం బాక్స్ ఆఫీస్ దగ్గర అపజయాలు దక్కాయి. మధ్యలో ప్రేమ కావాలి సినిమా మంచి విజయం అందుకుంది. ఇకపోతే తాజాగా ఈ దర్శకుడు ఉషా పరిణయం అనే సినిమాను రూపొందించాడు. ఈ మూవీ మరికొన్ని రోజుల్లోనే విడుదల కానుంది.

ఒకప్పుడు స్టార్ డైరెక్టర్ అయిన ఈయన రూపొందించిన ఈ సినిమా ప్రస్తుతం అంచనాలు పెద్దగా లేవు. దానితో ఈయన భారీ ఎత్తున ఈ సినిమాకు ప్రమోషన్లు చేస్తున్నాడు.